epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 43 | శుక్రవారం | 31.05.2024

## జనగామ కాంగ్రెస్‌లో కుమ్ములాట!



### నువ్వెంతంటే.. నువ్వెంత!

- డీసీసీ అధ్యక్షుడు వర్సెస్ సీనియర్ నేతలు
- ఎంపీ ఎన్నికల ముందు నుంచి కుతకుత
- అయిపోగానే బయట పడిన వైరం
- పలువురికి హైకమాండ్ షోకాజ్ నోటీసులు
- సంజాయిషీ ఇచ్చిన లీడర్లు..
- కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిపై తిరిగి ఫిర్యాదు
- విచారణ కమిటీ వేయనున్న హైకమాండ్



కాంగ్రెస్ అంటే ఒక స్వేచ్ఛయుత పార్టీ. ఇందులో క్యాడర్ నుంచి లీడర్ వరకు ఎవరు ఏం మాట్లాడినా.. ఏం చేసినా అంతా లైట్‌గా తీసుకుంటారు. కానీ కొన్ని సందర్భంగా అవి కాస్త ముదిరి ఎక్కడికో దారి తీస్తాయి. జనగామ కాంగ్రెస్‌లో అదే జరిగినట్ట తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి పార్టీలోని కొందరు సీనియర్ లీడర్లకు మధ్య వార్ నడుస్తోంది. అయితే ఈ వార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత నుంచే మొదలైనా.. లోక్ సభ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నేపథ్యంలో నిరువుగప్పిన నిప్పలా ఉండిపోయింది. లోలోపల రగుతున్న జ్వాల కాస్త ఇటీవల బయటపడింది.

*- జనగామ, మన చౌరాస్తా ప్రతినిధి*

2



## తోరణమే..

- తెలంగాణ చిహ్నం మార్చడం దుర్మార్గం
- ఓరుగల్లు ప్రజాప్రతినిధులు ఖండించాలి
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

02



## రైతులను మోసగిస్తే కఠిన చర్యలు

- వానాకాలం సాగుకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు
- అందుబాటులో సరిపడా విత్తనాలు ఉన్నాయ్..
- కలెక్టర్ రిజ్వాన్ బాషా

03

General News

# జనగామ కాంగ్రెస్‌లో కుమ్ములాట!

- డీసీసీ అధ్యక్షుడు, సీనియర్ నేతల మధ్య ముదిరిన లొల్లి
- ఎంపీ ఎన్నికల ముందు నుంచి కుతకుత
- అయిపోగానే బయట పడిన వైరం
- పలువురికి హైకమాండ్ షోకాజ్ నోటీసులు
- సంజాయిషీ ఇచ్చిన లీడర్లు
- కొమ్మూరిపై తిరిగి ఫిర్యాదు
- విచారణ కమిటీ వేయనున్న హైకమాండ్



**జనగామ, మన చౌరాస్తా ప్రతినిధి :**

కాంగ్రెస్ అంటే ఒక స్వేచ్ఛయుత పార్టీ. ఇందులో క్యాడర్ నుంచి లీడర్ వరకు ఎవరు ఏం మాట్లాడినా.. ఏం చేసినా అంతా లైట్‌గా తీసుకుంటారు. కానీ కొన్ని సందర్భంగా అవి కాస్త ముదిరి ఎక్కడికో దారి తీస్తాయి. జనగామ కాంగ్రెస్‌లో అదే జరిగినట్ల తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి పార్టీలోని కొందరు సీనియర్ లీడర్లకు మధ్య వార్ నడుస్తోంది. అయితే ఈ వార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత నుంచే మొదలైనా.. లోక్‌సభ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నేపథ్యంలో నిరువుగప్పిన నిప్పులా ఉండిపోయింది. లోలోపల రగుతున్న జ్వాల కాస్త ఇటీవల బయటపడింది.

### అసలు విషయం ఇదేనా..!

అసెంబ్లీ ఎన్నికల తర్వాత జనగామ డీసీసీ కార్యాలయంలో ఫలితాలపై విశ్లేషించుకునేందుకు అప్పట్లో డీసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఓ సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్‌కు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కొందరు పాల్గొన్నారు. కొందరు సీనియర్ లీడర్లు ఎర్రమల్ల సుధాకర్, వేమళ్ల సత్యనారాయణరెడ్డి మరి కొందరు నేతలు అప్పట్లో మంత్రులు కోమటిరెడ్డి వెంకత్‌రెడ్డి, ఉత్తమ్ కుమారెడ్డిలను కలిసిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే కొమ్మూరి తనకు సమాచారం ఇవ్వకుండా నాయకులు ఇలా వ్యహరించడం సరికాదని మందలించారు. దీనిపై కొమ్మూరి, ఎర్రమల్ల సుధాకర్ మధ్య మాటామాట పెరిగి వాగ్వాదానికి దిగారు. వారి మధ్య ఏర్పడిన అభిప్రాయ భేదాలు అలా కొనసాగుతూ వచ్చాయి. దీనికి తోడు ఇటీవల జరిగిన ఎంపీ ఎన్నికల ప్రచారంలో కూడా కొన్ని సందర్భాల్లో పార్టీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు లింగోజి, వేమళ్ల సత్యనారాయణ, ఎర్రమల్ల సుధాకర్ తదితరులు అధ్యక్షుడి కొమ్మూరి తీరుపై అసహనం వ్యక్తం చేశారు. జనగామ పట్టణంలో జరిగిన రోడ్ షోలో లింగాజీ తదితరులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ముందు 'పార్టీ అధ్యక్షుడికి ప్రొటోకాల్ తెల్వదా..' అంటూ నిలదీశారు. కొమటిరెడ్డి వారిని వారించడంతో అక్కడితో గొడవ సద్దుమనిగినట్లు అయ్యింది. కానీ.. నేతలు, డీసీసీ ప్రెసిడెంట్ మధ్య నివురుగప్పిన నిప్పుల ఉన్న ఆ గొడవ కాస్త ఇప్పుడు షోకాజ్ నోటీసులతో బహిర్గతమైంది.

### కొమ్మూరి మాకొద్దు..!

శాసనసభ ఎన్నికలకు ముందు, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు సీనియర్ నాయకులు, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి మధ్య తగాదా రోజురోజుకూ ముదుతోంది. ఈ క్రమంలో కొన్ని రోజు కింద పార్టీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు లింగోజి తదితరులు కొమ్మూరిపై హైకమాండ్ ఫిర్యాదు చేశారు. ఇందు సంబంధించిన లెటర్ కూడా ఇటీవల సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ ఆ లేఖను వైరల్ చేసింది. అయితే దీనిని సీరియస్ తీసుకున్న పార్టీ జిల్లా సారధి కొమ్మూరి సదరు లీడర్లపై పార్టీ క్రమశిక్షణ కమిటీ ఫిర్యాదు చేసినట్టు తెలిసింది.

### నేతలకు నోటీసులు..

కాంగ్రెస్ క్రమ శిక్షణ కమిటీ చైర్మన్, మాజీ మంత్రి డాక్టర్ జి.చిన్నారెడ్డి జనగామకు చెందిన పలువురు నాయకులకు ఇటీవల షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మున్సిపల్ మాజీ చైర్మెన్లు ఎర్రమల్ల సుధాకర్, వేమళ్ల సత్యనారాయణరెడ్డి, 9వ వార్డు కౌన్సిలర్ ముస్త్యాల చందర్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అన్వర్, చేర్యాల మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఉడుముల భాస్కర్‌రెడ్డి నోటీసులు అందుకున్న వారిలో ఉన్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి, అభ్యర్థి ఓటమికి పని చేశారనే ఫిర్యాదుల వల్లే ఈ నోటీలు ఇచ్చినట్టు అందులో వివరించారు. నోటీసు అందిన తర్వాత మూడు రోజుల్లో స్పందించని పక్షంలో వారిపై పార్టీ కఠిన చర్యలు తీసుకుంటుందని అందులో పేర్కొన్నారు.

### ఆరోపణలు నిరూపించాలి..

అయితే నోటీసులు అందుకు సదరు లీడర్లు గురువారం హైదరాబాద్‌కు వెళ్లి కాంగ్రెస్ క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి కలిసి సంజాయిషీ ఇచ్చారు. 'తాము ఏడాది, రెండేళ్లకు పార్టీలు మారే వాళ్లం కాదని.. నాలుగు దశాబ్దాలుగా ఒకే పార్టీలో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఏం జరిగిందో, అభివృద్ధి నిధుల విషయంలో ఏం జరుగుతోందో తాము అన్ని ఆధారాలతో ఉన్నామని పేర్కొన్నారు. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి వల్ల జనగామలో పార్టీకి తీవ్రంగా నష్టం జరుతుందని ఆయనను వెంటనే ఆ పదవి నుంచి తొగించాలని ఫిర్యాదు చేయడంతో పాటు తాము తప్ప చేశామని ఆరోపణలు చేసిన వారు కూడా అది నిరూపించాలని కోరారు. కాగా ఈ పూర్తి తతంగాన్ని తెలుసుకునేందుకు హైకమాండ్ విచారణ కమిటీ వేయనున్నట్టు తెలిసింది.

# వైభవంగా వేణుగోపాలస్వామి తిరు కల్యాణం



**రఘునాథపల్లి, మన చౌరాస్తా:** కోర్కెలు తీర్చే స్వామిగా ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీవేణుగోపాల స్వామి కల్యాణ మహోత్సవం గురువారం రంగ రంగ వైభవంగా జరిగింది. రఘునాథపల్లి మండలం కోమల్లలో ఆలయ అర్చకులు అనిల్ బాబు నేపథ్యంలో పూజారులు వేదమంత్రాల తో కల్యాణాన్ని జరిపారు. కల్యాణ వేడుకల్లో గ్రామస్తులతోపాటు వివిధ గ్రామాల చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు గోపాల బాబు, మాజీ సర్పంచులు సుల్తాన్ నరసింహారెడ్డి, వల్లాల అశోక్, వల్లాల ఉపేందర్, పెంట సుమన్,, ఉపేందర్, తాటికొండ వెంకటేష్ యాదవ్, కుమార్ స్వామి పాల్గొన్నారు.

# ఇక తో 'రణమే..'

- తెలంగాణ చిహ్నం మార్చడం దుర్మార్గం
- ఓరుగల్లు ప్రజాప్రతినిధులు ఖండించాలి
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర చిహ్నం (రాజముద్ర)ను మార్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం.. ఓ దుర్మార్గమైన చర్య అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. రాజముద్రలోని వరంగల్ తోరణాన్ని మారిస్తే ఇక రణమే అని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు పల్లా గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేసీఆర్ తయారు చేసిన రాజముద్ర కావాలని మారుస్తున్నారని పల్లా ఆరోపించారు. హిందూ, ముస్లిం సమైక్యతకు ప్రతీకగా ఉన్న చార్మినార్‌ను, ఓరుగల్లు పౌరుషానికి నిదర్శనంగా ఉన్న కాకతీయ కళాతోరణాన్ని మార్చడాన్ని ప్రజాస్వామిక వాదులు, అభివృద్ధి కాముఖులంలా ఖండించాలని పిలుపునిచ్చారు. రేవంత్‌రెడ్డి నిర్ణయాన్ని వ్యతిరేకించకుండా వరంగల్ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఆయనకు ఊడిగం చేసే విధంగా వ్యహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని మార్చుకోవాలని, లేకుంటే కాంగ్రెస్ దుర్మార్గలపై తాము అలుపెరుగని పోరాటాలు చేస్తామని పల్లా ప్రకటించారు.



# కాకతీయ కళాతోరణం వద్ద బీజేపీ నాయకుల నిరసన

**వరంగల్, మన చౌరాస్తా :** తెలంగాణలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రాజముద్రలో ముఖ్యంగా కాకతీయ కళాతోరణంను తొలగించి కొత్త ముద్రను విడుదల చేయాలని చూస్తున్న ధోరణిని ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, ఆధ్వర్యంలో ఖిలావరంగల్ లోని కాకతీయ కళాతోరణం దగ్గర నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్,, రత్నం, సతీష్ షా,, జిల్లా నాయకులు రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల్లో పోలీసుల తనిఖీలు

**వరంగల్, మన చౌరాస్తా :** నకిలీ విత్తనాలపై పోలీసుల కొరడా ఝులిపిస్తున్నారు. గురువారం వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లోని ఎరువుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి ఇన్వాయిస్లను, ఎరువుల నాణ్యత, నకిలీ విత్తనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎరువులు, విత్తనాల అమ్మకాల్లో ఎలాంటి లోపాలున్నా సహించేది లేదని, చట్టపరమైన చర్యలు తప్పవని ఎరువుల దుకాణాల యజమానులను పోలీసులు హెచ్చరించారు.

Local News

# రైతులను మోసగిస్తే కఠిన చర్యలు

- వానాకాలం సాగుకు ఇబ్బందులు కలగకుండా చర్యలు
- అందుబాటులో సరిపడా విత్తనాలు
- కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



**జనగామ, మన చౌరాస్తా:** జనగామ జిల్లాలో వానాకాలం సాగుకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. జిల్లాలో సరిపడా వరి, పత్తి, కంది తదితర విత్తనాలను అందుబాటులో ఉంచామన్నారు. జిల్లావ్యాప్తంగా 3.65 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లు, 63 వేల క్వింటాళ్ల వరి విత్తనాలు, 400 క్వింటాళ్ల కంది విత్తనాలను అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అవసరమైతే మరిన్ని విత్తనాలకు ప్రతిపాదనలు పంపి తెప్పిస్తామన్నారు. విత్తనాల ఎంపికలో రైతులు మోసపోకుండా ఉండేందుకు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నామన్నారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ విడిగా అమ్మే విత్తనాలను కొనొద్దని సూచించారు. గుర్తింపు పొందిన దుకాణాల్లోనే విత్తనాలను కొనాలన్నారు. విత్తనాల కొనుగోలుకు సంబంధించి రశీదు పొంది, సీజన్ అయిపోయే వరకు జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. కొనుగోలుకు సం బంధించి డీలర్లు ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ మెయింటెన్ చేసేలా అదేశాలు ఇచ్చామన్నారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా 9398616041 నెంబరుకు ఫిర్యాదు చేయాలని సూచించారు. రైతులను విత్తన దుకాణాల నిర్వాహకులు మోసం చేయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీసీపీ సీతారాం, అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, డీఏవో వినోద్ కుమార్ పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాల్లో కలెక్టర్ తనిఖీలు

**జనగామ, మన చౌరాస్తా :** రైతులకు నాణ్యతతో కూడిన విత్తనాలు ఎరువులు సకాలంలో అందేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. గురువారం జనగామ జిల్లా కేంద్రంలోని జేకేఎస్ విత్తనాల షాపును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రిజిస్టర్లను తెప్పించుకొని రోజువారి విక్రయాలను పరిశీలించారు. అదేవిధంగా విత్తనాల స్టాకు నిల్వలను రిజిస్టర్ల వారీగా పరిశీలిస్తూ విక్రయ వివరాలు నమోదు చేస్తూ, ఏ రైతుకు విక్రయిస్తున్నారో వారి పేరు, చిరునామా, సెల్ నెంబరు వంటి పూర్తి వివరాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, విత్తనాలు ఎరువుల విక్రయాలలో రైతులు మోసపోకుండా రైతులకు అండగా నిలబడాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ పత్తి విత్తనాలు కొనుగోలు చేసిన రైతులతో ఫోన్లో స్వయంగా మాట్లాడారు. రైతులు ఎమ్మార్పీ ధరకే విత్తనాలు కొనుగోలు చేశామని తెలపడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. విత్తన లైసెన్స్ కలిగిన దుకాణల్లో లభించే అన్ని రకాల పత్తి విత్తనాలు ఒకే రకమైన దిగుబడినిస్తాయని, కేవలం ఒక రకమైన పత్తి విత్తనాలకే రైతులు మొగ్గు చూపరాదని ఈ విషయం జిల్లాలోని రైతులందరూ గ్రహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సకాలంలో ఎరువులు విత్తనాలు అందజేయాలని గొప్ప సంకల్పంతో చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్ వ్యవసాయ అధికారులు ఉన్నారు.



# కాకతీయ చరిత్రపై కుట్ర

- రాష్ట్రంలో తుగ్లక్ పాలన
- మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్భాస్కర్
- నేడు కాళోజీ సెంటర్లో నిరసన కార్యక్రమం

**హనుమకొండ, మన చౌరాస్తా:** కాకతీయ చరిత్రను కనుమరుగు చేసేందుకు రాష్ట్రప్రభుత్వం కుట్ర పన్నుతోందని, అందులో భాగంగానే రాష్ట్ర ముద్రను మార్చుతున్నారని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. గురువారం హరిత కాకతీయ హోటల్ లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఇది కాంగ్రెస్ నిర్ణయంగా భావించడం లేదని, తెలంగాణ ఉద్యమంలో పాలు పంచుకోని వ్యక్తి, చరిత్రపై అవగాహన లేని వ్యక్తి చరిత్రను చెరిపివేయాలని చూస్తున్నాడని మండిపడ్డారు. ఆ దుశ్చర్యను తప్పు అని చెప్పే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. తెలంగాణ చరిత్రను రూపు మాపాలని చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. చరిత్ర గుర్తులను తొలగిస్తుంటే వరంగల్ జిల్లా మంత్రులు వ్యతిరేకించపోవడం సిగ్గు చేటన్నారు. కళా తోరణాన్ని తొలగించి ద్రోహులుగా మిగిలిపోతారని అన్నారు. కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నప్పుడు మేమంతా వ్యతిరేకించామని, రేవంత్ రెడ్డి చరిత్రకారులతో చర్చిస్తాం అన్నారని, సబ్ కమిటీ వేస్తామని కూడా చెప్పారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాకతీయ కళా తోరణాన్ని అధికారిక చిహ్నం నుంచి తొలగిస్తే మరోసారి దశల వారీగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. జిల్లా మంత్రులకు అడుగడుగునా నిరసన తెలుపుతామన్నారు. నిజమైన కాంగ్రెస్ వాదులు రేవంత్ నిర్ణయాన్ని వ్యతిరేకించాలన్నారు. తుగ్లక్ పాలనను ప్రజలు తిప్పి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నాడు. జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు ఇక్కడి ప్రజల ఆకాంక్షలను ముఖ్యమంత్రిగా తెలియజేయాలన్నారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు కాళోజీ సెంటర్ లో నిరసన కార్యక్రమం చేపడుతామని, ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- జూన్ 1 నుంచి అందుబాటులోకి గ్రూప్ 1 ప్రిలిమ్స్ హాల్ టికెట్లు
- జూన్ 3 నుంచి 19 వరకు బడిబాట
- జూన్ 10 లోపు అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తిచేయాలి
- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, డీసీపీ సీతారాంతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పోలీస్ పరేడ్ నిర్వహించాలని, అలాగే బందోబస్తు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. ఉదయం 9 గంటలకు కలెక్టరేట్ లో జెండా ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. మండలాల్లో, గ్రామాల్లో, మున్సిపల్, ఇతర కార్యాలయాల్లో ఉదయం 9 గంటలలోపు జెండాను ఆవిష్కరించాలని సూచించారు. ప్లాస్టిక్ జెండాలను ఉపయోగించకూడదన్నారు. వేడుకలకు సంబంధించి మౌలిక సదుపాయాల కల్పనకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్, ఫైర్, తదితరాలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. అదే విధంగా ఈ వేడుకలను ఘనంగా, పకడ్బందీగా నిర్వహించుటకు తగు జాగ్రత్తలు పాటించాలని అధికారులను ఆదేశించారు.

## 1 నుంచి గ్రూప్-1 ప్రిలిమ్స్ హాల్ టికెట్లు..

గ్రూప్ 1 పోస్టులకు గాను జూన్ 9న ఉదయం 10.30 గంటల నుంచి ఒంటి గంట వరకు ఈ ప్రిలిమ్స్ పరీక్ష జరగనుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 3697 మంది అభ్యర్థులు 14 పరీక్ష కేంద్రాల్లో హాజరుకానున్నట్లు వివరించారు. అలాగే 14మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 14 మందిడిపార్ట్మెంట్ అధికారులు, 14 మంది అబ్జర్వర్ లు, నలుగురు ఫ్లయింగ్ స్క్వాడ్ లు, రూట్ అధికారులను నియమించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. పరీక్ష కేంద్రాలను సంబంధిత అధికారులు సందర్శించి, మౌలిక వసతులను పరిశీలించాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష సమయానికి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. వంద శాతం బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉంచాలని, పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ కిట్, సిబ్బంది అందుబాటులో ఉండాలని అన్నారు. పరీక్ష హాల్లో పరీక్ష ప్రారంభానికి ముందే ఓఎంఆర్ షీట్ పై ఇన్విజిలేటర్ లు పరీక్షార్థులకు అవగాహన కల్పించాలన్నారు. పరీక్ష పేపర్లు, ఓఎంఆర్ షీట్ లను పకడ్బందీగా, తగిన జాగ్రత్త చర్యల నడుమ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు.



# ఈఆఫీస్ పోర్టల్‌లోకి అన్ని శాఖల వివరాలు

అనంతరం ఐడీఓసీ పరిపాలన విభాగానికి సంబంధించి సమావేశం నిర్వహించి మాట్లాడారు. సమీకృత కలెక్టరేట్ లోని అన్ని శాఖల ప్రతి ఒక్క స్టాక్ వివరాలు స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. అలాగే ఇన్వెంటరీ మేనేజ్మెంట్ లో భాగంగా ప్రతి ఒక్క ఫైల్ ను ఈఆఫీస్ పోర్టల్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ పరిసరాల్లో పచ్చదనం పెంపునకు మొక్కలను నాటాలని, పరిశుభ్రత పాటించాలని అన్నారు. నిర్వహణకు సంబంధించి ఏవైనా మరమ్మతులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు.

## చిల్ అవుతున్న
# మెహరీన్

**మన చౌరాస్తా, సినిమా :** వేసవి తాపం నుంచి తప్పించుకోవడానికి హీరోయిన్లు వెకేషన్స్‌కి వెళ్లి చిల్ అవుతున్నారు. పొట్టి పొట్టి డ్రెస్‌లతో, బికినీ ట్రీట్‌లతో హాట్ హాట్‌గా ఫోటోలకు ఫోజులిస్తూ వాటిని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ అభిమానులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారనడంలో అతిశయోక్తి లేదు. ఈ హాబీ సెలెబ్రెటీలకు ఓ ట్రెండ్ అయింది. ఇందులో భాగంగా ఇప్పటికే చాలా మంది ముద్దుగుమ్మలు బీచ్‌లలో, సముద్రపు ఒడ్డులో, రీసార్ట్‌లలో, స్విమ్మింగ్ ఫూల్‌లో పొట్టి పొట్టి డ్రెస్ లతో హాట్ హాట్ ఫోటోలను పంచుకుంటున్నారు. ఇక తెలుగు సినిమా పరిశ్రమలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పంజాబీ ముద్దుగుమ్మ మెహరీన్ ఇదే కోవలో వెకేషన్‌లో చిల్ అవుతోంది. పొట్టి పొట్టి డ్రెస్‌లో అందాలను ఆరబోస్తూ అభిమానులను కనువిందు చేస్తుంది. ఫారిన్ రిసార్టులలో జలకాలాడుతూ సరదాగా గడుపుతోంది. ఇక టాలీవుడ్‌లో పలు హిట్ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం సమ్మర్ వెకేషన్ లో భాగంగా ఫారిన్ కు వెళ్లింది. తాజాగా ఆకాశమే హద్దుగా అందాలు ఆరబోసి సోషల్ మీడియాలో షేర్ చేసిన మెహరీన్ ఫోటోలు వైరల్ అవుతున్నాయి.



